## సర్వేను ఉదయం నిర్వహించాలి

ఉట్నూర్, నవంబర్ 15: సర్వేను సాయంత్రం నిర్వహించడం ద్వారా ప్రజలు అందుబాటులో ఉండడం లేదని టీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు జాదవ్ రవీందర్ అన్నారు. ఇంటింటి సర్వేకు ఉపాధ్యాయులు ఉదయం పాఠశాలకు వెళ్లి మధ్యాహ్నం తర్వాత సర్వే వెళ్లగా ఇండ్లలో ఎవరు ఉండడం లేదన్నారు. కావున ఉదయం సర్వే పెట్టి మధ్యాహ్నం పాఠశాల నడపాలని కోరారు. సెలవులో సైతం ఉదయం నుంచి సాయంత్రం వరకు సర్వే చేయించడం సరికాదన్నారు.

## తప్పిన పెను ప్రమాదం

నార్నూర్, నవంబర్ 15 : గాదిగూడలోని బసవేశ్వర్ కిరాణా దుకాణంలో శుక్రవారం పత్తికి మంటలు చెలరేగడంతో అప్రమత్తమైన వ్యాపారి శివాజీ మంటపై నీరు పోసి చల్లార్చారు. సుమారు 6 క్వింటాళ్ల మేర పత్తి దగ్ధమైందని వ్యాపారి తెలిపారు. 50వేలపైగా నష్టం వాటిల్లింది. పెను ప్రమాదం తప్పడంతో కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు.

## తప్పులు లేకుండా చూడాలి

నార్నూర్, నవంబర్ 15 : సమగ్ర కుటుంబ సర్వేలో కుటుంబ వివరాల నమోదులో తప్పులు లేకుండా చూడాలని ఎంపీడీవో జవహర్‌లాల్ సిబ్బందికి సూచించారు. బలాన్‌పూర్ గ్రామంలో శుక్రవారం సర్వే తీరును పరిశీలించారు. ఇక్కడ సిబ్బంది ఉన్నారు.

## కార్మికులకు అండగా ఏఐటీయూసీ

ఎదులాపురం, నవంబర్ 15 : అన్ని రంగాల్లో కార్మికుల సమస్యలు పరిష్కరించే పోరాటంలో, కార్మికులకు అండగా ఏఐటీయూసీ ముందు ఉంటుందని రాష్ట్ర కార్యదర్శి ఎస్ విలాస్ అన్నారు. శుక్రవారం రిమ్స్‌లోని ఏఐటీయూసీ బ్రాంచ్ ఆఫీస్‌లో తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు డోంగ్రే చందు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండీ ముజీబ్ ఆధ్వర్యంలో కార్మికులు చేరారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సిర్ర దేవేందర్, సంఘంలో చేరిన కార్మికులు ఆవేశ్‌ఖాన్, వామన్, శ్రీకాంత్, గంగామణి, ఆరిఫ్, కబ్బుల్ వహీద్, అలీం, ఎస్కే మూసేఫ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ కలెక్టర్‌కు ఆహ్వానం



ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షిషాకు ఆహ్వానపత్రం అందజేస్తున్న ఆదివాసీ నాయకులు

నార్నూర్, నవంబర్ 15 : గాదిగూడ మండలం ఝరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈ నెల 19వ తేదీన నిర్వహించనున్న రక్తదాన శిబిరం ప్రారంభోత్సవానికి రావాలని గోండ్వాన రాయిసెంటర్,ఉపాధ్యాయ,ఆదివాసీ సంఘాల నాయకులు శుక్రవారం ఆదిలాబాద్‌లో కలెక్టర్ రాజర్షి షాను మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానపత్రం అందజేశారు. కార్యక్రమంలో గోండ్వాన రాయిసెంటర్ సార్‌మేడి మండాడి దౌలత్‌రావ్, కొడప జాకు, మెస్రం సోముపటేల్, ఉపాధ్యాయుడు మెస్రం శేఖర్‌బాబు, లింగు, నాయకులు లక్ష్మణ్, సంతోష్ పాల్గొన్నారు.

## ఘనంగా గురునానక్ జయంతి వేడుకలు

నిర్మల్ అర్బన్, నవంబర్ 15 : నిర్మల్‌లోని బస్‌డిపో బోయవాడలో గల గురుద్వార్‌లో శుక్రవారం గురునానక్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సిక్కు సోదరులు సంప్రదాయంగా పూజలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం పలువురిని ఘనంగా సన్మానించారు.

నమస్తే తెలంగాణ
CLASSIFIED
WANTED HELPERS
jobs Apply Now!
★ హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-338958-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

# బిర్సాముండా ఆశయ సాధనకు కృషి చేయాలి

- జయంతి వేడుకల్లో ఆదివాసీ నాయకులు

ఇంద్రవెల్లి, నవంబర్ 15: ఆదివాసీల హక్కుల కోసం పోరాడి అమరుడైన వీరుడు భగవాన్ బిర్సా ముండా ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని గోండ్వాన రాయిసెంటర్, గ్రామపెద్దలు సిడాం భీంరావ్, మెస్రం వెంకట్‌రావ్‌పటేల్, హెచ్‌కే జంగుపటేల్, ఆర్కా ఖమ్ము అన్నారు. శుక్రవారం కేస్లాపూర్, ముత్నూర్ గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఆదివాసీ గిరిజనుల ఆధ్వర్యంలో భగవాన్ బిర్సాముండా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన నాయకులు కోట్నాక్ బారిక్‌రావ్, మెస్రం నాగ్‌నాథ్, జ్యోతిరాం, కేశవ్‌రావ్, సాగర్, జైరాం, తదితరులు పాల్గొన్నారు.



బోథ్: బిర్సముండా చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



ఇంద్రవెల్లి: కెస్లాపూర్‌లో గ్రామసభ నిర్వహిస్తున్న ఆదివాసీలు

నార్నూర్, నవంబర్ 15 : నార్నూర్, గాదిగూడ, మాన్కాపూర్, మేడిగూడ గ్రామాల్లో బిర్సాముండా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ మెస్రం రూప్‌దేవ్, తుడుందెబ్బ డివిజన్ అధ్యక్షుడు కనక ప్రభాకర్, ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ వైస్ మాజీ చైర్మన్ తొడసం నాగోరావ్, తుడుందెబ్బ జిల్లా ఉపాధ్యక్షుడు మెస్రం మానిక్‌రావ్, జైభారత్ జిల్లా కోఆర్డినేటర్ దీపక్, ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండలాధ్యక్షుడు ఇస్రూ, ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు దాదిరావ్, తుడుందెబ్బ మండలాధ్యక్షుడు శ్రీరామ్, దళిత అవార్డు గ్రహీత నర్సింగ్‌మోరే, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ జిల్లా సభ్యుడు అనిల్, గాయక్వాడ్ పండరి, దిగంబర్, మాజీ సర్పంచ్ బారిక్‌రావ్, కృష్ణ, సురేశ్, తెలంగ్‌రావ్‌పటేల్ పాల్గొన్నారు.



నార్నూర్: నివాళులర్పిస్తున్న ఆదివాసీ సంఘాల నాయకులు

బోథ్, నవంబర్ 15: సొనాల గ్రామంలో పూలే వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో బిర్సముండా జయంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి ఏఎంసీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, సొసైటీ సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు గాజుల పోతన్న, ప్రధాన కార్యదర్శి బత్తుల రమేశ్, కార్యదర్శులు అమృత్‌రావ్ పాటిల్, పోతన్న, అనిల్, నాయకులు భూమన్న, ఇస్రు పటేల్, శ్రీధర్, రమేశ్, పోశెట్టి, భోజన్న పాల్గొన్నారు.

పెంబి, నవంబర్ 15: శేట్‌పల్లి గ్రామంలో అధికారులు, నాయకులు బిర్సాముండా చిత్రపటానికి పూలామాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఇన్‌చార్జి ఎంపీవో చిక్యాల రత్నాకర్ రావు ఆధ్వర్యంలో గ్రామసభ ఏర్పాటు చేశారు. గ్రామాభివృద్ధిపై చర్చించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీవో రత్నాకర్ రావు, నాయకులు స్వప్నిల్ రెడ్డి, సదాశివ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వానికి వసతి గృహాలపై పట్టింపు లేదు



మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకుడు సాజీద్ ఉద్దీన్

ఎదులాపురం, నవంబర్ 15 : వసతి గృహాల్లో నెలకొన్న పరిస్థితులపై అధికార యంత్రాంగం దృష్టి సారించాల్సిన అవసరముందని బీఆర్ఎస్ నాయకుడు సయ్యద్ సాజీద్ ఉద్దీన్ అన్నారు. ఆదిలాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వసతి గృహాల్లో విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, వారి సమస్యలపై అధికారులు దృష్టి సారించాలని అన్నారు. మైనార్టీల సంక్షేమానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం విశేష కృషి చేసిందని, రూ.17 కోట్ల నిధులతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. ఆనాడు పార్టీలో ఉండి ప్రభుత్వాన్ని పొగిడిన నేతలే..ప్రస్తుతం అధికార పార్టీలో చేరి విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. మౌలానా అబుల్ కలాం జయంతి సందర్భంగా జరపాల్సిన విద్యా దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించకపోవడం అధికార పార్టీ నేతల నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. ఇకనైనా అవసర విమర్శలు మాని అభివృద్ధి, సంక్షేమంపై దృష్టి సారించాలని హితవు పలికారు. కార్యక్రమంలో నాయకులు యూనిస్ అక్బానీ, సలీమ్ పాషా, మోబిన్, పర్వీన్, ఆయూబ్ పాల్గొన్నారు.

## అన్నదాన సత్రానికి రూ.25వేలు విరాళం



విరాళం అందజేస్తున్న మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్

బోథ్, నవంబర్ 15 : నిర్మల్ జిల్లా కదిలి శివాలయంలో నిర్మిస్తున్న అన్నదాన సత్ర భవనానికి శుక్రవారం బోథ్ మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ రూ.25 వేలు విరాళం అందజేశారు. కుటుంబ సమేతంగా ఆలయాన్ని దర్శించుకొని పరమ శివునికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక మార్గాన్ని అలవర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆలయ పూజారి, భక్తులు పాల్గొన్నారు.

## గోదావరి నదిలో భక్తుల 'కార్తీక' స్నానాలు

సోన్, నవంబర్ 15: కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని భక్తులు సోన్‌లోని పుష్కర ఘాట్ -1, 2 వద్ద పుణ్యస్నానాలు ఆచరించారు. వివిధ ప్రాంతాల నుంచి తర లివచ్చి పుణ్య స్నానాలు చేసి అక్కడే కార్తీక దీపాలను వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు.

# గ్రూప్-3 పరీక్షలకు పటిష్టమైన బందోబస్తు

నిర్మల్ చైన్‌గేట్, నవంబర్15: గ్రూప్-3 పరీక్షల సందర్భంగా పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేసినట్లు ఎస్పీ డా.జానకిషర్మిల ప్రకటనలో తెలిపారు. నిర్మల్ జిల్లాలో ఈ నెల 17,18వ తేదీల్లో జరుగనున్న గ్రూప్-3 పరీక్షల నిర్వహణకు పట్టణంలో 24 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయగా 8124 మంది అభ్యర్థులు పరీక్షలు రాస్తున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయబడుతుందన్నారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ఎవరు గుమిగూడి ఉండవద్దన్నారు. జిరాక్స్ సెంటర్, ఇతర దుకాణాలు మూసి ఉంచాలన్నారు. ప్రశ్నపత్రాల లీకేజీలు, మాల్‌ప్రాక్టీస్ వంటి వాటికి ఆస్కారం లేకుండా పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షలు ప్రశాత వాతావరణంలో జరిగే విధంగా కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో 200 మంది పోలీసు అధికారులతో భద్రత ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. గ్రూప్ -3 పరీక్షలు రాసే అభ్యర్థులు పరీక్షలకు సంబంధించిన నియమ నిబంధనలు పాటించి అధికారులకు సహకరించాలన్నారు. పరీక్ష కేంద్రాలకు చేరుకునే సమయంలో అభ్యర్థులకు ఏమైనా ఇబ్బందులు ఉంటే ఆయా పరిధిలోని పోలీసు అధికారులకు గాని 100 నంబర్‌కు డయల్ చేసి సంప్రదించాలన్నారు.



ఉట్నూర్‌రూరల్: తులసీ పూజలు నిర్వహిస్తున్న మాజీ ఎంపీపీ దంపతులు



ఎదులాపురం: పూజలు చేస్తున్న ఎమ్మెల్యే, భక్తులు

# కార్తీక పౌర్ణమి వేళ .. ఆలయాలు కళ కళ

ఎదులాపురం/ఉట్నూర్/బోథ్/తలమడుగు/ఉట్నూర్ రూరల్/నిర్మల్‌అర్బన్/ఖానాపూర్ టౌన్/దస్తురాబాద్, నవంబర్ 15 : ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాలో శుక్రవారం కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని భక్తులు ఘనంగా జరుపుకున్నారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అర్చనలు చేశారు. ఆదిలాబాద్‌లోని శ్రీ రామచంద్ర గోపాల కృష్ణ మఠం ప్రాంగణంలో మహిళలు, యువతులు కాగడ హారతులు వెలిగించి పూజలు చేశారు. ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ సతీసమేతంగా ఆలయాన్ని దర్శించుకున్నారు. దస్తురాబాద్, గొడిసేర్యాలలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయాల్లో భక్తులు, మహిళలు తులసీ, ఉసిరి చెట్టు వద్ద దీపాలను వెలిగించి ప్రత్యేక పూజలు చేశారు. ఖానాపూర్‌లోని నల్లపోచమ్మ ఆలయంలో మహిళలు ప్రత్యేక పూజలు చేసి దీపారాధన చేశారు.



ఖానాపూర్‌టౌన్: నల్ల పోచమ్మ ఆలయంలో దీపాలు వెలుగిస్తున్న మహిళలు

## ప్రభుత్వ భూముల పరిరక్షణకు పటిష్ట చర్యలు



అధికారులతో మాట్లాడుతున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

భైంసా, నవంబర్ 15 : ప్రభుత్వ భూముల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం భైంసాలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో కలెక్టర్ అభిలాష అభినవ్, అదనపు కలెక్టర్ కిశోర్ కుమార్, రెవెన్యూ, ఇంజినీరింగ్ మార్కెటింగ్, వ్యవసాయ , పౌరసరఫరాల శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల భూ సమస్యలను త్వరతగతిన పరిశీలించి పరిష్కరించాలన్నారు. జిల్లాలో అటవీ, ప్రభుత్వ భూముల సర్వేలు చేపట్టి హద్దులను గుర్తించి సంరక్షించాలన్నారు. ప్రభుత్వ భూములను ఆక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. వరి ధాన్యం, పత్తి పంట కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. ఇప్పటి వరకు జిల్లాలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలో సేకరించిన ధాన్యం, పత్తి పంట రైతుల ఖాతాల్లో జమ చేసిన డబ్బులకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లను అందిస్తామన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు సంబంధించి నిర్వహణ తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో నిర్మల్, భైంసా ఆర్డీవోలు రత్నకల్యాణి, కోమల్ రెడ్డి, మార్కెటింగ్ ఏడీ శ్రీనివాస్, ఆర్ అండ్‌బీ పంచాయతీరాజ్ అధికారులు, తహసీల్దార్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 20న ఉమ్మడి జిల్లా మహాసభలు





కరపత్రాలు విడుదల చేస్తున్న తుడుందెబ్బ నాయకులు

ఎదులాపురం, నవంబర్ 15 : ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ ఉమ్మడి జిల్లా మహాసభలను ఈ నెల 20వ తేదీన ఉట్నూర్ ఆదివాసీ భవనంలో నిర్వహించనున్నట్లు తుడుందెబ్బ జిల్లా కన్వీనర్ వెట్టి మనోజ్ తెలిపారు. శుక్రవారం ఆదిలాబాద్‌లోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మహాసభలకు సంబంధించిన కరపత్రాలు సంఘం నాయకులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాసభలో భవిష్యత్ కార్యాచరణ, తదితర అంశాలపై చర్చించడం జరుగుతుందని తెలిపారు. ఆదివాసీ సమజంతో పాటు తొమ్మిది తెగల వారు పెద్ద సంఖ్యలో పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో తుడుందెబ్బ జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు రేణుక, ఉపాధ్యక్షురాలు ఇందిర, ఆదిలాబాద్ డివిజన్ ఉపాధ్యక్షులు ఆత్రం గణపతి, మహిళాధ్యక్షురాలు సోయం లలితబాయి, నాయకులు మెస్రం కేశవ్‌రావ్, వెడ్మ ముకుంద్‌రావ్, రాము, జుగాదిరావ్, భీంరావ్ పాల్గొన్నారు.

## మతిస్థిమితం లేని వ్యక్తికి సేవలు

ఇచ్చోడ(సిరికొండ), నవంబర్ 15: మతిస్థిమితం లేని ఓ వ్యక్తి ఫకీర్‌నాయక్‌తండా శివారులో తిరుగుతున్నాడు. శుక్రవారం మాజీ ఉపసర్పంచ్ సంజు ఆ వ్యక్తిని చేరదీసి సపర్యలు చేసి తన మానవత్వాన్ని చాటుకున్నాడు. కేశ ఖండనం చేసి స్నానం చేయించాడు. తర్వాత కొత్త వస్త్రాలు అందించి భోజనం పెట్టారు. దీంతో ఆయనను గ్రామస్తులు అభినందించారు.


# గ్రూప్-4 ఉద్యోగాలకు ఎంపిక



పెండెపు అంకిత



బక్కి సాయికృష్ణ



బోయిన్‌పల్లి నమిత



ఈసరి సంధ్యారాణి,



సకి ప్రణీత్



రాణి



అనిల్

సారంగాపూర్, నవంబర్ 15: గ్రూప్-4 పరీక్ష ఫలితాల్లో సారంగాపూర్ మండలం జామ్ గ్రామానికి చెందిన బోయిన్‌పల్లి నమిత ప్రతిభ కనిబరిచింది. నిర్మల్ మున్సిపల్ కార్యాలయంలో వార్డ్ ఆఫీసర్ ఉద్యోగానికి ఎంపికైంది. కంకెట గ్రామానికి చెందిన ఈసరి సంధ్యారాణి నిర్మల్ మున్సిపల్ కార్యాలయంలో వార్డ్ ఆఫీసర్ ఉద్యోగానికి ఎంపికైంది. మొదట కానిస్టేబుల్ ఉద్యోగం సాధించి హైదరాబాద్‌లో సివిల్ కానిస్టేబుల్ కొరకు ట్రైనింగ్ చేస్తున్నాను. గురువారం ప్రభుత్వం వెలువడించిన గ్రూప్-4 ఫలితాల్లో వార్డ్ ఆఫీసర్ ఉద్యోగాన్ని సాధించడం సంతోషంగా ఉందన్నారు.

తాంసి(భీంపూర్), నవంబర్ 15: భీంపూర్ మండలం కరంజి(టీ)కి చెందిన పెండెపు అంకిత గ్రూప్-4 ఫలితాల్లో ప్రతిభ చాటి ఉద్యోగానికి ఎంపికైంది. ఇప్పటికే ఆమె కానిస్టేబుల్ శిక్షణ ఉండగా రెవెన్యూ ఉద్యోగం సాధించింది. కరంజికి చెందిన పోలీస్ ఉద్యోగి బక్కి రమేశ్ కుమారుడు బక్కి సాయికృష్ణ రెవెన్యూ ఉద్యోగం సాధించాడు.

తాంసి, నవంబర్ 15 : మండలంలోని బండల్‌నాగాపూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ మంజులాశ్రీధర్ రెడ్డి కుమారుడు సురుకుంటి సచిన్ రెడ్డి గ్రూప్-4 ఫలితాల్లో ప్రతిభ కనబరిచి మున్సిపల్ డిపార్ట్‌మెంట్‌లో ఉద్యోగానికి ఎంపికయ్యాడు. పొన్నారి గ్రామానికి చెందిన మలపతి హరికృష్ణ మున్సిపల్ శాఖలో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగానికి ఎంపికకావడంతో మాజీ వైస్ ఎంపీపీ ముచ్చ రేఖ రఘు వారిని అభినందించారు.

తలమడుగు, నవంబర్ 15 : ఖోడద్ గ్రామానికి చెందిన సకి ప్రణీత్ గ్రూప్-4 ఫలితాల్లో రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌లో ఉద్యోగం సాధిచారు. అలాగే కొత్తూరు గ్రామానికి చెందిన దర్శనాల దశరథ్ ఆశమ్మల కుమార్తె రాణి గ్రూప్-4 ఫలితాల్లో ప్రతిభ చాటింది. ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మంట్‌లో జూనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగం సాధించింది.

### ఒకే ఊరు నుంచి ఐదుగురు ఎంపిక

దిలావర్‌పూర్, నవంబర్ 15: దిలావర్‌పూర్ గ్రామానికి ఐదుగురు గ్రూప్-4 ఉద్యోగాలకు ఎంపికయ్యారు. కాలేరి శివలింగ కొడుకు మధు నిర్మల్‌లోని ట్రెజరీ శాఖలో, కుంట రుచిత జూనియర్ అసిస్టెంట్‌గా, బొల్ల గంగాధర్, పీ కృష్ణచైతన్య, పిట్ల శృతి వివిధ శాఖల్లో ఉద్యోగం సాధించారు. యువత ఉద్యోగం సాధించడంపై మాజీ ఎంపీపీ పాల్దే అక్షర, అమృత, నిర్మల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దేవేందర్‌రెడ్డి, సహకార సంఘం చైర్మన్ రమణరెడ్డి, మాజీ జడ్పీటీసీ రమణరెడ్డి, నాయకులు, అధికారులు వారిని అభినందించారు.

### రెండు ఉద్యోగాలు సాధించిన యువకుడు

కడెం, నవంబర్ 15: చిన్నబెల్లాల్ గ్రామానికి చెందిన బొంతల అనిల్ గ్రూప్-4లో జూనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగం సాధించాడు. గత ఏడాదిలో అబ్కారీశాఖలో కానిస్టేబుల్‌గా ఉద్యోగం సాధించాడు. రెండు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన యువకుడిని స్థానికులు అభినందించారు.

## అంబులెన్స్‌లో ప్రసవం

ఇచ్చోడ(సిరికొండ), నవంబర్ 15: సిరికొండ మండలం లక్ష్మీపూర్(కే) గ్రామానికి చెందిన దుర్గా అనే గర్భిణికి పురిటినొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు వెంటనే 108కు సమాచారం అందించారు. 108 వాహనంలో దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మగ బిడ్డకు జన్మనిచ్చింది. తల్లీబిడ్డ క్షేమంగా ఉన్నారని మెరుగైన వైద్యం కోసం ఇంద్రవెల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించినట్లు ఈఎంటీ సురేశ్, పైలెట్ గోపీనాథ్ తెలిపారు.

## ఆవుల అక్రమ తరలింపునకు కొత్త విధానం

ఎదులాపురం, నవంబర్ 15: ఆవులను అక్రమంగా తరలించే విధానంలో నిందితులు రోజుకో కొత్త విధానాన్ని అవలంబిస్తున్నారు. ఇప్పటి వరకు పశువులను వాహనాల్లో తరలిస్తుంటే పోలీసులు పట్టుకుంటున్నారని ఆదిలాబాద్‌కు చెందిన కొందరు కొత్త విధానాన్ని అవలంబించారు. ఆదిలాబాద్‌కు చెందిన షేక్ రఫీక్, వికార్ అహ్మద్, దీపక్ కుర్సంగే, విజయ్ కుస్నాకే మాండ్వికి చెందిన మాధవ్ అనే వ్యక్తితో కలిసి 20 ఆవులు, 9 ఆవు దూడలు, ఒక ఎద్దును కొనుగోలు చేశారు. మాండ్వి నుంచి ఆదిలాబాద్ వరకు 50 కిలో మీటర్ల వరకు పశువులను మేపుతూ తీసుకువచ్చారు. చూసేవారికి పశువులను తరలిస్తున్నట్లుగా అనుమానం కలగకుండా మేపుతూ ఆదిలాబాద్ వరకు తీసుకువచ్చారు. పోలీసులకు అనుమానం వచ్చి విచారించగా పశువులను అక్రమంగా తరలిస్తున్నారని తెలుసుకొని షేక్ రఫీక్, వికార్ అహ్మద్, దీపక్ కుర్సంగే, విజయలపై కొత్త చట్టం ప్రకారం కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్ఐ ముజాహిత్ తెలిపారు. వీటి విలువ సుమారు రూ.2.50 లక్షలు ఉంటుందన్నారు. స్వాధీనం చేసుకున్న ఆవులను గోశాలకు తరలించారు.

## కలప పట్టివేత



పట్టుకున్న కలపతో నిందితుడు

ఇచ్చోడ(సిరికొండ), నవంబర్ 15 : సిరికొండ మండలం రాంపూర్ వద్ద అక్రమంగా ఆటోలో తరలిస్తున్న ఆరు కలప సైజులను జిల్లా స్పెషల్ పార్టీ, అటవీ శాఖాధికారి గురువారం రాత్రి పట్టుకున్నారు. ఈ సందర్భంగా స్పెషల్ పార్టీ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ డీఎఫ్‌వో ప్రశాంత్ బాజీరావ్ పాటిల్ ఆదేశాల మేరకు తనిఖీ చేశామన్నారు. సిరికొండ మండలానికి చెందిన షేక్ యూసుఫ్, మరో వ్యక్తి అక్రమంగా కలప తరలిస్తుండగా పట్టుకున్నారు. కలప విలువ రూ.65వేలు ఉంటుందని తెలిపారు. ఆటోను సీజ్ చేసి కేసు నమోదు చేశామన్నారు. ఈ దాడిలో బీట్ ఆఫీసర్లు శ్యాం, కలేందర్, క్యాంపు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉరివేసుకుని ఒకరి ఆత్మహత్య

భైంసాటౌన్, నవంబర్ 9 : మండలంలోని దేగాం గ్రామానికి చెందిన ర్యాపన సాయినాథ్(25) ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. భైంసారూరల్ సీఐ నైలు తెలిపిన వివరాల ప్రకారం.. సాయినాథ్ కొద్ది రోజుల నుంచి కంటి నొప్పితో బాధ పడుతున్నాడు. గురువారం చికిత్స నిమిత్తం ముథోల్ కంటి దవాఖానకు వెళ్తున్నానని భార్యతో చెప్పి బయలు దేరి ఇంటికి తిరిగిరాలేదు. కూలీ పని ముంగించుకొని ఇంటికి వచ్చిన భార్యకు భర్త కనిపించకపోవడంతో గ్రామంలో, బంధువుల ఇళ్లలో వెతికినా ఆచూకీ లభించలేదు. శుక్రవారం గ్రామ శివారులో వేపచెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్టు గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు భైంసారూరల్ సీఐ నైలు తెలిపారు.

## వీధి కుక్కదాడిలో బాలుడికి గాయాలు

లక్ష్మణచాంద, నవంబర్ 15: లక్ష్మణచాందలో వీధికుక్క దాడిలో త్రినాథ్ అనే నాలుగు సంవత్సరాల బాలుడికి తీవ్ర గాయాలయ్యాయి. ఇంటి సమీపంలో త్రినాథ్ ఆడుకుంటూ ఉండగా వీధికుక్క దాడి చేయడంతో కాలుకు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన కుటుంబ సభ్యులు అతడిని దవాఖానకు తరలించారు. గ్రామంలో వీధికుక్కలు పెరగడంతో రోడ్డుపై వెళ్తున్న వారిపై దాడులు చేస్తున్నట్లు స్థానికులు పేర్కొన్నారు. సంబంధిత అధికారులు స్పందించి వీధికుక్కలను నియంత్రించాలని స్థానికులు కోరుతున్నారు.

## ప్రమాదవశాత్తు ఒకరి మృతి



నర్సింహులు (ఫైల్)

కుంటాల, నవంబర్15 : లింబా(కే) గ్రామానికి చెందిన నర్సింహులు (24) గురువారం ఉదయం గ్రామ శివారు గుట్ట వద్ద ట్రాక్టర్‌లో బండ రాళ్లు నింపడానికి వెళ్లాడు. మధ్యాహ్నం 3 గంటల సమయంలో ట్రాక్టర్‌లో బండరాళ్లు వేసే క్రమంలో ప్రమాదవశాత్తు కాలు జారి వెనక్కి పడడంతో తలకు బలమైన గాయమైంది. భైంసా ప్రభుత్వ దవాఖానకు తరలించేలోపు మార్గమధ్యంలో మృతి చెందాడు. భార్య గంగమణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పంచనామా నిర్వహించినట్టు ఎస్ఐ భాస్కరాచారి తెలిపారు. మృతునికి భార్య, ఒక కుమారుడు ఉన్నారు.

## ఇండ్లు మంజూరు చేయండి

కుంటాల, నవంబర్ 15 : 35 ఏళ్ల క్రితం ఎస్సారెస్పీ బ్యాక్ వాటర్ ప్రవాహం వల్ల పెంచికల్‌పాడ్‌లో ఇళ్లు దెబ్బతిన్న బాధితులకు ప్రభుత్వం భూమి, 50 ఇండ్లు మంజూరు చేసింది. మిగతా బాధితులు సొంత నిధులతో ఇళ్లు నిర్మించుకున్నారు. కావున గ్రామస్తులకు ఇల్లు మంజూరు చేయాలని పెంచికల్‌పాడ్ ఉప సర్పంచ్ గుద్దేటి కిష్టయ్య శుక్రవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

సోన్, నవంబర్ 15: నిర్మల్ మండలం తాంశ గ్రామంలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం నాయకులు ప్రారంభించారు. కార్యక్రమంలో వీడీసీ సభ్యులు దొర శ్రీనివాస్‌గౌడ్, గజ్జల శ్రీనివాస్, ఎల్లన్న, గంగాధర్, మహేశ్, మాజీ సర్పంచ్ లక్ష్మణ్, నరేశ్ పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో ముగిసిన కాగడ హారతి

బేల, నవంబర్ 15 : మండల కేంద్రంతో పాటు మండలంలోని విఠల్ రుకుంబాయి ఆలయంలో నెల రోజుల పాటు కొనసాగిన కాగడ హారతి వేడుకలు శుక్రవారం వైభవంగా ముగిశాయి. తెల్లవారుజామున భక్తులు హారతులతో ఆలయానికి తరలివచ్చారు.భజనలు చేస్తూ హారతులు ఇచ్చారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

## 20 వరకు పారామెడికల్ కోర్సుల దరఖాస్తుల గడువు

నిర్మల్ చైన్‌గేట్, నవంబర్15 : పారామెడికల్ డిప్లొమా కోర్సుల దరఖాస్తులు స్వీకరణకు ఈ నెల 20 వరకు గడువు ఉన్నట్లు నిర్మల్ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా.శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అక్టోబర్ 21న నోటిఫికేషన్ విడుదలైనట్లు పేర్కొన్నారు. ఈ నెల 20 లోపు దరఖాస్తులు పూర్తి చేయడానికి గడువు ఉందన్నారు. ఈ నెల 25న కౌన్సెలింగ్, ఎంపిక, 30న ఎంపికైన అభ్యర్థుల జాబితా టీజీపీఎంబీకు సమర్పణ, డిసెంబర్ 2న ఎంపికైన అభ్యర్థుల కళాశాలలో ప్రవేశాలు, తరగతులు ప్రారంభం ఉంటాయని పేర్కొన్నారు.

## డిమాండ్ల సాధనకు ఐక్యంగా ముందుకెళ్తాం

నిర్మల్ అర్బన్, నవంబర్ 15:ప్రభుత్వ ఉద్యోగుల డిమాండ్ల సాధనకు ఐక్యంగా ముందుకెళ్తామని జేఏసీ చైర్మన్ జగదీశ్ రెడ్డి అన్నారు. శుక్రవారం నిర్మల్‌లోని టీఎన్జీవోస్ కార్యాలయంలో నిర్వహించిన ఉద్యోగుల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. ఉద్యోగులకు రావాల్సిన డీఏలు, ఉద్యోగోన్నతుల సమస్యల పరిష్కారానికి ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి వాటిని పరిష్కరించేలా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు ప్రభాకర్, రవికుమార్, గజేందర్, భూమన్నయాదవ్, లక్ష్మణ్, కృష్ణకుమార్ పాల్గొన్నారు.

## రైతులు ఆందోళన చెందవద్దు

భైంసా, నవంబర్ 15 : రైతులు ఆందోళన చెందవద్దని పండించిన వరి ధాన్యం చివరి గింజ వరకు కొంటామని రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం భైంసా మండలంలోని మాటేగాం టోల్‌ప్లాజా వద్ద, విశ్రాంతి భవనంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రతి కుటుంబానికి స్మార్ట్ కార్డు అందజేస్తామని, కులగణన సర్వేకు అందరూ సహకరించాలని అన్నారు. అనంతరం భైంసాలో డబుల్ బెడ్రూం ఇండ్లను, పత్తి కొనుగోళ్లను పరిశీలించారు.